# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**19 ఫిబ్రవరి, 2022.**

**గౌరవనీయులైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) గారికి,**
ఆంధ్రప్రదేశ్.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎపి డిజిపి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్, ఆఫీస్ కార్యదర్శి**

**విషయం : విద్యార్థుల సంఘాల రాష్ట్ర బస్సు యాత్రను అనుమతించాలని కోరుతూ...**

**ఆర్యా!**

ప్రత్యేక హోదా, స్టీల్‌ప్లాంట్, 11 కేంద్ర విద్యాలయాలకు నిధులు మంజూరు తదితర అంశాలపై విద్యాసంస్థలలోను, ప్రజలలోను ప్రచారం నిమిత్తం శ్రీకాకుళం నుండి బయలుదేరాల్సిన బస్సు యాత్రను పోలీసులు అడ్డుకొని ఆపేశారు. ముందు రోజే నాయకులను దౌర్జన్యంగా అరెస్టు చేశారు. శాంతియుతంగా కొద్దిమంది విద్యార్థి నాయకులతో సాగుతున్న ఈ యాత్రను అడ్డుకోవడం సముచితం కాదు. బస్సు యాత్రకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18 – మార్చి 5 శ్రీకాకుళం నుండి హిందూపురం వరకు బస్సు యాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ఫిబ్రవరి 16న తమ యాత్ర వివరాలతో మీ అనుమతి కోరుతూ లేఖ ఇచ్చియున్నారు. నిన్న ది.18.2.2022 శ్రీకాకుళంలో ప్రారంభమైన యాత్రను పోలీసులు అడ్డుకుని బస్సును పంపించివేశారు. ఎక్కడికక్కడ ఎస్.ఎఫ్.ఐ కార్యాలయాల వద్ద విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసు పహరాలు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్.పి.గారిని కలవడానికి కూడా నాయకులను అనుమతించ లేదు.

పై అంశాలకు సంబంధించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అంగీకరించబోమని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. నిధుల విషయంగా ఏదో ఒక సందర్భంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఐక్యతతో ప్రత్యేక హోదా, రాష్ట్రానికి రావలసిన నిధులు సాధించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగానే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తున్న విద్యార్థి సంఘాలను అడ్డుకోవడం సమంజసం కాదు. విద్య, ఉపాధితో ముడిపడి ఉన్న సమస్యలపై ప్రచారం చేయడం కోసం విద్యార్థులు శాంతియుతంగా చేస్తున్న యాత్రకు అనుమతినివ్వాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి

ఇందు వెంట ఎస్ఎఫ్ఐ దరఖాస్తును జతచేస్తున్నాను.